పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# జిల్లా వ్యాప్తంగా ఈనెల 24 నుంచి 30 వరకు వారోత్సవాలు

**జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 22:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఈనెల 24 నుండి 29 వరకు రైతున్న- మీకోసం వారోత్సవాలు ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి క్షేత్రస్థాయి వ్యవసాయ, పశు సంవర్ధక, ఉద్యాన, మత్స్య అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలు జారీ చేస్తూ, ముఖ్యమంత్రి దిశానిర్దేశాల ప్రకారం రైతుల జీవనోపాధి, ఆర్థిక స్థితి, నైపుణ్యాభివృద్ధికి శాశ్వత మార్పు తీసుకురావడం లక్ష్యంగా ఈ వారోత్సవాలను 7 రోజులపాటు ఇంటింటి ప్రచారం కార్యక్రమం గా నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి సూచించిన ఐదు సూత్రాలు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయం, వ్యవసాయ పద్ధతుల్లో సాంకేతికత, ఆహార ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు ను స్పష్టంగా రైతులకి అవగాహన కల్పించాలన్నారు. నవంబర్ 30 నుండి డిసెంబర్ 2 వరకు సందర్శనల ద్వారా సేకరించిన డేటా ను విశ్లేషణ చేయాలన్నారు. డిసెంబర్ 3న 2026%-%27 సంవత్సరానికి చెందిన కార్యాచరణ ప్రణాళికను ప్రతి రైతు సేవా కేంద్రం లో కార్యశాల నిర్వహించా లన్నారు. గ్రామ స్థాయిలో రైతు సేవా కేంద్రం ద్వారా నిర్వహించే ఈ ప్రచారంలో ఆర్ ఎస్ కే సహాయకులు, పశు సంవర్ధక ,మత్స్య సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎనర్జీ అసిస్టెంట్లు, ప్రగతిశీల రైతులు,. ప్రాథమిక వ్యవసాయ కమిటీ లు, నీటి వినియోగదారులు సంఘాలు ప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులను భాగస్వామ్యం వివరించారు. ప్రతి 3 కుటుంబాలను ఒక క్లస్టర్‌గా విభజించి, రోజుకు 30 క్లస్టర్లు (90 ఇళ్లు) సందర్శిస్తుందన్నారు. ఆరు రోజుల ప్రచారంలో మొత్తం 540 కుటుంబాలు కవర్ చేస్తారన్నారు. ముఖ్యమంత్రి సందేశం లేఖ, కరపత్రం అంద జేయన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. భాస్కర్ రెడ్డి, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి కె. శ్రీనివాస్ రావు, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎన్. మల్లిఖార్జున రావు, జిల్లా మత్స్య అధికారి టి. నిర్మలా కుమారి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల ఆదేశాలు బేఖాతర్





**పెద్దేరులో యదేచ్ఛగా ఇసుక తవ్వకాలు**
**బ్రిడ్జికి పొంచి ఉన్న ప్రమాదం**

**వై రామవరం,పెన్ పవర్, నవంబర్ 22 :** మండల అధికారుల ఆ దేశాలు బేఖాతర్ చేస్తూ రెండు మండలాల సరిహద్దులో ఉన్న పెద్దేరులో ఇసుక తవ్వకాలు యదేచ్ఛగా సాగిపోతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అడ్డతీగల,వై రామవరం మండలాల సరిహద్దులో ఉన్న పెద్దేరు పై 1964లో బ్రిడ్జి నిర్మించారని స్థానికులు తెలిపారు. గతంలో రెవెన్యూ,పోలీస్, ఆర్ అండ్ బి శాఖల ఆధ్వర్యంలో బ్రిడ్జి కు రెండువైపులా 500 మీటర్ల వరకు ఇసుకను తవ్వరాదని ట్రాక్టర్ల యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. బ్రిడ్జి సమీపంలో ఇసుకను తీస్తే బ్రిడ్జిగా నష్టం సంభవించే పరిస్థితులు ఉన్నాయని తెలియజేశారు.సుమారు రెండు నెలల క్రితం పత్రికలలో వచ్చిన వార్తలు, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన వార్తల ఆధారంగా అడ్డతీగల తహసిల్దార్ ఆదేశాల మేరకు ట్రాక్టర్లు పెద్దేరు లోనికి వెళ్లకుండా సిమెంట్ స్తంభాలు వేయించారని తెలిపారు. కానీ ఇసుక అక్రమ రవాణా దారులు ఆ స్తంభాలను విరగ్గొట్టి రాత్రులు, పగలు యదేచ్ఛగా ఇసుకను రవాణా చేస్తున్నారని పలువురు అంటున్నారు. ఇప్పటికే బ్రిడ్జి స్తంభం దగ్గర పెచ్చులు ఊడిపోయి ఉన్నాయని, దీనివల్ల ప్రమాదం సంభవించే పరిస్థితులు ఉన్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు మండలాల అధికారులు స్పందించి పెద్దేరు బ్రిడ్జికి ప్రమాదం సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు.

# సుప్రీం కోర్టులో కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా చిరుమామిళ్ళ క్రాంతి కుమార్..

## రాజానగరం టీడీపీ యువనాయకుడు పెందుర్తి అభిరామ్ మిత్రుడికి అరుదైన గౌరవం..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 22:** భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రీం కోర్టు)లో కేంద్ర ప్రభుత్వం తరపున కేసులు వాదించేందుకు గాను చిరుమామిళ్ళ క్రాంతి కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ న్యాయ మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీ అఫ్ లా అండ్ జస్టిస్) శుక్రవారం రాత్రి అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ వ్యాజ్యాలను సుప్రీం కోర్టులో వాదించడానికి ఎంపిక చేసిన ప్రత్యేక న్యాయవాదుల ప్యానెల్‌లో క్రాంతి కుమార్‌కు చోటు దక్కింది. ఈ నియామకం ఉత్తర్వు వెలువడిన తేదీ నుండి మూడేళ్ల పాటు అమలులో ఉంటుందని కేంద్ర న్యాయశాఖ తమ ఉత్తర్వుల్లో పేర్కొంది.

పెందుర్తి అభిరామ్ హర్షం:

చిరుమామిళ్ళ క్రాంతి కుమార్, రాజానగరం నియోజకవర్గ టీడీపీ యువనాయకుడు పెందుర్తి అభిరామ్ కి అత్యంత సన్నిహిత మిత్రుడు కావడం విశేషం తన మిత్రుడు దేశంలోని అత్యున్నత న్యాయస్థానంలో కేంద్ర ప్రభుత్వం తరపున ప్యానెల్ న్యాయవాదిగా నియమితులు కావడం పట్ల పెందుర్తి అభిరామ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పదవి ద్వారా ఆయన న్యాయరంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శు భాకాంక్షలు తెలియజేశారు.

# నేడు జిల్లా లో పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 22:** రాష్ట్ర ప్రభుత్వం పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా వంద సంవత్సరాల పుట్టిన రోజు సందర్భంగా శతజయంతిని రాష్ట్ర పండుగగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలనే ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ శాఖ, శ్రీ సత్య సాయి గురుకుల పాఠశాల, విద్యా శాఖ, సంగీత కళాశాల, సమాచార, పౌర సంబంధాల శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారు లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ఆదివారం శ్రీ సత్యసాయి బాబా జన్మదిన వేడుకలను జిల్లా, డివి జన్, నియోజకవర్గం, మునిసిపాలిటీ, మండల, సచివాలయ స్థాయిల్లో అధికారికంగా శత జయంతి ని భక్తి ప్రపత్తులతో నిర్వహించనున్నామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్సవాలను నవంబర్ 19 నుండి 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. 23వ తేదీ న పుట్టపర్తి సత్య సాయి బాబా జన్మదినం సందర్భంగా కార్యక్రమాలు అన్ని కేంద్రాల్లో తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. వాటికి సంబంధించిన ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు.

శ్రీ సత్యసాయి బాబా జీవితం, సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సందేశాలను ప్రజలకు చేరవేసే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.జిల్లా కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ హాలులో ఉదయం 10 గంటలకు అధికారికంగా శతజయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొనున్నారనీ తెలిపారు. డివిజన్ , మండల కేంద్రాల్లో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో వేడుకలు నిర్వహించాలన్నారు. శ్రీ సత్యసాయి బాబా బోధనలు ప్రేమ, సేవ, సాంత్వన, మానవత్వం పట్ల అపారమైన విలువలను అందించాయన్నారు. ' సేవా దళ సభ్యులు, భక్తులు, వివిధ సంస్థలు కలిసి నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. భాస్కర్ రెడ్డి, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, సంగీత కళాశాల ప్రిన్సిపాల్ పసుమర్తి శ్రీనివాస్ రావు, శ్రీ సత్యసాయి గురుకుల పాఠశాల కొరస్పాండెంట్ శ్యామ్ సుందర్, డివిజనల్ పీఆర్వో ఎం. లక్ష్మణా చార్యులు, డిప్యూటీ తహసిల్దార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# వన్ స్టాప్ సెంటర్ సేవల విస్తరణకు కారు

## అద్దెకు టెండర్లు: కలెక్టర్ షణ్మోహన్ ప్రకటన




**కాకినాడ, పెన్ పవర్ నవంబర్ 22:** జిల్లాలో పనిచేస్తున్న వన్ స్టాప్ సెంటర్ (ఓ ఎస్ సి) సేవలను మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ చేయడానికి కారు (మారుతీ ఈసీసీఓ/అంబులెన్స్ తరహాలో) అద్దెకు తీసుకునేందుకు ఆసక్తి గల వారికి షార్ట్ టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వెల్లడించారు. టెండర్‌లో పాల్గొనదలచిన వారు రూ. 1000/- డిమాండ్ డ్రాఫ్ట్‌కు అదనంగా 12% జీఎస్టి చెల్లించి టెండర్ ఫారమును పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. టెండర్ ఫారాలు నవంబర్ 20 నుంచి 27వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు అందుబాటులో ఉంటాయి. పూర్తి చేసిన ఫారాలను నవంబర్ 27 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని సూచించారు. టెండర్ ఫారాలు మరియు వివరాలు జన్మించు స్థానం:జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి %డ% సాధికారిత అధికారి కార్యాలయం. డోర్ నెం: 8-13-15, పెనుమూడి వీధి, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సమీపం, గాంధీనగర్, కాకినాడ. అదనపు వివరాల కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్ %ఫ్ట్రజూం://ఋఎఅఋఋ.ఖజూ.గ్రశీఙ.అఅ% లేదా పై కార్యాలయాన్ని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

# గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి



**రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బోజ్జి రెడ్డి**

**గంగవరం, పెన్ పవర్ ,నవంబర్ 22:** రాష్ట్రంలోని గిరిజనుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్ బోజ్జిరెడ్డి అన్నారు. శనివారం రాజమహేంద్రవరంలో జనసేన మండల కమిటీ అధ్యక్షుడు కే సిద్దు ఆధ్వర్యంలో జనసేన నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. రాష్ట్రంలోని గిరిజనులు ఎవరైనా తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని చైర్మన్ కోరారు.

# చింతూరులో రాష్ట్ర సరిహద్దు మూసివేత వాహనాలను మళ్లించిన పోలీసులు




**చింతూరు పెన్ పవర్ నవంబర్ 22:** చింతూరు నుంచి తెలంగాణ వెళ్లే రాష్ట్ర సరిహద్దులను పోలీసులు శనివారం తాత్కాలికంగా మూసివేశారు. ఆదివారం మావోయిస్టులు ప్రకటించిన బంద్ నేపథ్యంలో భద్రతా చర్యల భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. చింతూరు మండలం గొడ్డగూడెం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద హైవేపై వాహనాలను పోలీసులు నిలిపివేసి ప్రత్యామ్నాయ మార్గాలపై మళ్లించారు. భద్రతా కారణాలతో ఈ తాత్కాలిక మూసివేత కొనసాగుతుందని పోలీసు అధికారులు తెలిపారు. రాష్ట్ర సరిహద్దు మూసివేత కారణంగా ప్రయాణికులు వాహనాల నడకలో మార్పులు గమనించాల్సి ఉంటుందని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ రమేష్ మీడియాకు వెల్లడించారు.

# వానపల్లి సంత మార్కెట్ ప్రాంతం చెత్తకుప్పగా మారింది ప్రజల ఆవేదన










★ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్

**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు 22:**కొత్తపేట మండలం వానపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సంత మార్కెట్ పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రత కుప్పగా మారాయని స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ శానిటేషన్ విభాగం నిర్లక్ష్యం కారణంగా చెత్త, చెదారం రోడ్డుకి ఇరువైపులా పేరుకుని డంపింగ్ యార్డ్‌ను తలపించేలా మారింది. ప్రతిరోజూ వందలాది మంది రాకపోకలు ఉన్న ఈ ప్రాంతంలో శుభ్రత లేకపోవడం ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోంది.ఇదే మార్గం పక్కనే రైతుల పొలాలు ఉండడంతో తెల్లవారుజామున పొలాలకు వెళ్లే రైతులు ఈ చెత్త దుర్వాసన మరియు అపరిశుభ్ర వాతావరణం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదే సమయంలో కూతవేటి దూరంలోనే ఉన్న పవిత్ర క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, అలాగే ముస్లిం సమాజానికి ప్రాధాన్యమైన స్థానిక మస్జిద్ సమీపంలోనే ఈ చెత్త సమస్య ఉండటం భక్తులు, ప్రార్థనలకు వచ్చే వారికి మరింత అసౌకర్యం కలిగిస్తోంది. బిళ్లకుర్రు రోడ్, వానపల్లి గ్రామ రహదారిలో అడుగుపెడితేనే ఈ అపరిశుభ్ర దృశ్యం కనిపించడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.వానపల్లి సంత ప్రాంత పరిశుభ్రతపై వెంటనే చర్యలు తీసుకుని పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా క్రమబద్ధమైన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.గతంలో పంచాయతీ అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసినా సమస్యను పట్టించుకోకపోవడం వల్లే పరిస్థితి ఈ స్థాయికి చేరుకుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

# అంతర్జాతీయ లయన్స్ 316G జిల్లా విద్యా ప్రోత్సాహం -ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి – విద్యకు ప్రోత్సాహం అందించాలి : లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు**






**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 22.**తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, అంతర్జాతీయ లయన్స్ క్లబ్ విద్యా ప్రోత్సాహ కార్యక్రమం స్థానిక కడియద్ద జిల్లా పరిషత్ హైస్కూల్‌లో లయన్ కొత్త సుభద్ర అధ్యక్షతన నిర్వహించారు. అంతర్జాతీయ డైరెక్టర్ లయన్ సుభాష్ బాబు, జిల్లా గవర్నర్ లయన్ %బీఎమా% పాపారావు నాయుడు పిలుపు మేరకు 316%+% జిల్లా డీజీ టీమ్ సహకారంతో విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

అలాగే పూర్వ విద్యార్థి బి. శారద సహకారంతో విద్యార్థులకు పరీక్షల ప్యాడ్స్, పెన్స్ అందించారు. ఈ సందర్భంగా పేరిచర్ల ఫౌండేషన్ చైర్మన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ %-% "లయన్స్ సేవలు పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా చేరేందుకు జిల్లా గవర్నర్ పాపారావు నాయుడు ప్రత్యేక శ్రద్ధతో జిల్లా వ్యాప్తంగా ఉచిత పుస్తకాల పంపిణీ చేపట్టారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి, ప్రతి ఒక్కరూ విద్యకు తోడ్పాటు అందించాలి" అన్నారు.

మాజీ %ఙజూ% ఎం. వెంకట్రామయ్య మాట్లాడుతూ –"గ్రామీణ విద్యార్థులకు లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకం. చిన్నారుల విద్యకు యువత ముందుకు రావడం అభినందనీయం" అన్నారు.

ప్రధానోపాధ్యాయులు పి. సుబ్బలక్ష్మి మాట్లాడుతూ – "ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, లయన్స్ క్లబ్ సహకారం రావడం మంచి పరిణామం" అన్నారు.

లయన్ కొత్త సుభద్ర మాట్లాడుతూ %–% "విద్యార్థుల కోసం నోట్ బుక్స్, పరీక్షల అట్టలు అందించిన దాతలకు కృతజ్ఞతలు" తెలిపారు.

ఈ కార్యక్రమంలో లయన్ %ఙాజ% సత్తిబాబు, మేకల మృత్యుంజయకుమార్, కొత్త ఉమామహేశ్వరి, తమ్ముబత్తుల సత్యనారాయణ, మానేపల్లి కిరణ్ కుమార్, ఆంజనేయస్వామి హైస్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 22.** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి మరియు డీన్ రీసెర్చ్ %ఐ% కన్సల్టెన్సీగా పనిచేస్తున్న ప్రముఖ ఆచార్యులు డాక్టర్ జి. రవి కిరణ శాస్త్రి పోండిచెర్రీ విశ్వవిద్యాలయం కోర్టు సభ్యునిగా నియమితులయ్యారు. ఈ నియామకాన్ని గౌరవనీయ భారత రాష్ట్రపతి మరియు విశ్వవిద్యాలయ సందర్శకులు శ్రీమతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

అకాడమిక్ రంగంలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ రవి కిరణ శాస్త్రి గతంలో మెకానికల్ విభాగాధిపతిగా, డీన్ ఆకడమిక్స్‌గా సమర్థవంతంగా సేవలందించారు. ప్రస్తుతం ఏఎన్ఆర్ఎఫ్ కోఆర్డినేటర్‌గా కూడ కార్యనిర్వహణ చేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారు, కేంద్ర విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ నియామకంతో ఏపీ నిట్ ప్రతిష్ఠ మరింత పెరిగిందని ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.వి. రమణారావు, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ వి. సందీప్, డాక్టర్ ఎన్. జయరామ్, డాక్టర్ కార్తీక్ శేషాద్రి, డాక్టర్ వీరేశ్ కుమార్, డాక్టర్ హిమ బిందుతో పాటు పలువురు విభాగాధిపతులు అభినందనలు తెలియజేశారు.

డాక్టర్ రవి కిరణ్ శాస్త్రి విశ్వవిద్యాలయం అభివృద్ధికి విశేషంగా సేవలందిస్తారని పలువురు ఆకాంక్షించారు.

# ద్విచక్ర వాహనదారులు నిబంధనలు పాటించాలి




**జగ్గంపేట ఎస్సై రఘునాథరావు**

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 22:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు సూచించారు. శనివారం జగ్గంపేట సెంటర్ లో ఎస్సై రఘునాథరావు వాహన తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనక కూర్చునే వ్యక్తి కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతీ ద్విచక్ర వాహనం నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలన్నారు. లైసెన్సు, ఆర్ సి, ఇన్సూరెన్స్ ఉండాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులను ఎస్సై రఘునాథరావు హెచ్చరించారు. హెల్మెట్ ధరించని, రికార్డులు సక్రమంగా లేని పలువురు వాహనదారులకు జరిమానా విధించారు.

# ఎస్సీ కమిషన్ సెక్రటరీ, ఆర్కియాలజీ డిప్యూటీ డైరెక్టర్ దర్శనం

★ శ్రీ జగన్మోహిని కేశవ-గోపాల స్వామి దేవాలయంలో ఘన సత్కారం




**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్22:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శతాబ్దాల చరిత్రగల శ్రీ జగన్మోహిని కేశవ %�June% గోపాల స్వామి వారి ప్రాచీన దేవాలయంలో శనివారం భక్తి సంభరాలు నెలకొన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సెక్రటరీ ఎస్. చిన్నరాముడు, విజయవాడ ఆర్కియాలజీ డిప్యూటీ డైరెక్టర్ సురేష్ ఆలయాన్ని ప్రత్యేకంగా సందర్శించారు. స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు ఖండవల్లి సీతారామాచార్యులు, వాడపల్లి శేష చార్యులు,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ వాతావరణం మంత్రోచ్చారణలతో మార్మోగింది.

ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. వెంకటరమణమూర్తి అతిథులను శేషవస్త్రం, చిత్రపటాలతో ఘనంగా సత్కరించారు. ఆలయ పురాతనత, శిల్పకళ, శాసనాల ప్రాముఖ్యతపై అధికారులు ఆసక్తి వ్యక్తం చేశారు. శనివారం కావడంతో అత్యధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ర్యాలి ప్రాచీన దేవాలయంలో విశిష్ట పూజలు - నిత్య అన్నదానానికి భక్తుల విరాళం







**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్22** :ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వెలసి ఉన్న పురాతన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో శనివారం వేకువ జామున విశిష్ట పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంతో పూజలు జరగగా, ఆలయ పరిసరం భక్తులతో కిక్కిరిపోయింది. స్వామి వారిని దర్శించుకున్న భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారి సన్నిధిలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానానికి భక్తులు విరాళాలు అందజేశారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన వై. భరత్‌కుమార్%–%సంధ్యారాణి దంపతులు రూ.10,116 విరాళం సమర్పించగా, భీమవరం పట్టణానికి చెందిన కంచిరాజు వేంకట సందీప్ రూ.12,500 విరాళం అందించారు.ఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణ అధికారి బి. వెంకటరమణమూర్తి వారు భక్తులను స్వామి వారి చిత్రపటం, శేషవస్త్రంతో సత్కరించారు.

# ద్విచక్ర వాహనదారులు నిబంధనలు పాటించాలి

జగ్గంపేట ఎస్సై రఘునాథరావు



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 22:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు సూచించారు. శనివారం జగ్గంపేట సెంటర్ లో ఎస్సై రఘునాథరావు వాహన తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనక కూర్చునే వ్యక్తి కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతీ ద్విచక్ర వాహనం నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలన్నారు. లైసెన్సు, ఆర్ సి, ఇన్సూరెన్స్ ఉండాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులను ఎస్సై రఘునాథరావు హెచ్చరించారు. హెల్మెట్ ధరించని, రికార్డులు సక్రమంగా లేని పలువురు వాహనదారులకు జరిమానా విధించారు.

# రేపటి నుంచి రైతన్న నీకోసం కార్యక్రమం

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 22:** ఈనెల 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు మండల గ్రామాల్లో రైతన్న నీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. శనివారం జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వ్యవసాయ శాఖ అధికారులతో రైతన్న నీకోసం కార్యక్రమంపై ఎమ్మెల్యే నెహ్రూ సమీక్ష సమావేశం నిర్వహించారు. నవంబర్ 24 నుంచి 29వ తేదీ వరకు ఆరు రోజులు అన్ని గ్రామాల్లో పూర్తిగా రైతుల కుటుంబాలను కలిసి వారి యొక్క వ్యవసాయ విధానాలు, పాటించవలసిన మెరుగైన పద్ధతులపై సమీక్ష నిర్వహించాలన్నారు. వారికి ప్రభుత్వ నుంచి వచ్చే ప్రయోజనాలు, దిగుబడి రావడానికి అభ్యుదయ వ్యవసాయం చేయడానికి కావలసిన సూచనలు చేస వారి సమస్యల్ని తెలుసుకొని నమోదు చేసి ఉన్నతాధికారికి నివేదించే ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. రోజుకి 90 వ్యవసాయ కుటుంబాలను ప్రతి గ్రామాల్లోనూ కలిసి ఆరు రోజులు ఆ విధంగా 540 వ్యవసాయ కుటుంబాలను ఆ గ్రామంలో పూర్తిగా వ్యవసాయ చర్చ జరపాలన్నారు. ఆ నివేదికలను యాప్ లో పంపించి వారికి కావాల్సిన వసతులు ఇతర సహాయాన్ని నమోదు చేసుకుని దానిపై నివేదిక తయారు చేయాలన్నారు. మూడో తేదీన ఈ విధంగా సేకరించిన గ్రామ వివరాలతో సమీక్ష నిర్వహించి సంగ్రాహక నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు రైతు సేవ కేంద్రం అధికారి నివేదించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిరోజు



సమీక్షిస్తానని దానికి తగ్గట్టుగా వ్యవసాయ శాఖతోపాటు ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ, శరికల్చర్ అధికారులు అందరూ పాల్గొని రైతులకు సత్ఫలితాలు వచ్చే విధంగా సహాయపడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, జగ్గంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు గరిమెళ్ళ శ్రీనివాస్, పెద్దాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు దైవకుమార్, కోరుకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు శశిబిందు, జగ్గంపేట వ్యవసాయ శాఖ అధికారి ఎస్.నరసింహం, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం వ్యవసాయ అధికారులు శ్రీలక్ష్మి, సుధా మాధురి, రాజేశ్వరి, జగ్గంపేట ఉద్యాన శాఖాధికారిణి శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి కి ముస్తాబయిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం





**కిర్లంపూడి, పెన్ పవర్ నవంబర్ 22:**కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో ఈనెల 26వ తారీఖున జరగబోయే సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠికి రాజరాజేశ్వరి సమేత చంద్రమౌళి స్వామి ఆలయంలో ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయం ముస్తాబవుతుంది.రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా ఈ వేడుకలు జరగనున్నాయి.సుబ్రహ్మణ్యేశ్వర షష్టికి సంబంధించి ఏర్పాట్లను తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ దగ్గర ఉండి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఈనెల 26వ తారీఖున జరగబోయే సుబ్రహ్మణ్యేశ్వర షష్టికి ఎంతో విశిష్టత కలిగి ఉంది అన్నారు. రామచంద్రపురం సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకునేందుకు జగ్గంపేట నియోజకవర్గం నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు తరలి వస్తారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. అలాగే ప్రతిరోజు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో హెూమాలు, అభిషేకాలు, కళ్యాణాలు జరుగుతాయని తెలియజేశారు.

## జాబ్ మేళాలో 31 మందికి ఉద్యోగాలు

* నిరుద్యోగ నిర్మూలనలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రయత్నాలు అభినందనీయం



**రామచంద్రపురం, పెన్ పవర్, నవంబర్ 22:**నిరుద్యోగ నిర్మూలన లక్ష్యంగా రామచంద్రపురం నియోజకవర్గంలో వారం వారం ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రయత్నాలు ఫలితాలు ఇస్తున్నాయి.ఈ క్రమంలో శనివారం రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాలో వివిధ కంపెనీల ఇంటర్వ్యూల ద్వారా మొత్తం 31 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు.ఎంపిక వివరాలు ఈ విధంగా ఉన్నాయి:లక్సోన్స్ బేబీ వరల్డ్: 13 మంది,జస్ట్ డయల్: 1,ఎస్‌బీఐ కార్డ్స్: 13,జెప్టో: 4,ఎంపికైన వారందరికీ హైదరాబాద్‌లో ఉద్యోగ అవకాశం లభించనుందని కంపెనీల ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ధ్యేయంగా ఈ ఉద్యోగ మేళాలు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు మంత్రి వాసంశెట్టి సుభాష్, వాసంశెట్టి సత్యం మరియు ఉపాధి శాఖ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.కంపెనీల ప్రతినిధులు,అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతమైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కురసాల కన్నబాబు సారధ్యంలో, మండల వాలంటరీ విభాగం అధ్యక్షుడిగా ధర్మారావుకు అవకాశం

* పార్టీ గుర్తింపు పట్ల కార్యకర్తల్లో హర్షం



**కాకినాడ రూరల్, పెన్ పవర్, నవంబర్ 22:**పార్టీకి కట్టుబాటుతో, నిబద్ధతతో పని చేస్తే పార్టీ తప్పకుండా గుర్తిస్తుందనే విషయం మరోసారి రుజువైందని, కాకినాడ రూరల్ మండల వాలంటరీ విభాగం అధ్యక్షులుగా ఎంపిక అయ్యిన పెనుమాల ధర్మారావు అన్నారు.తన నియామకానికి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, పార్టీ కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి ఎన్నో సేవలు అందించడమే కాకుండా, గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకూ కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో పనిచేయడం ద్వారా తనకు మంచి గుర్తింపు లభించిందని తెలిపారు. పార్టీలోకి అడుగుపెట్టిన మొదటి రోజు నుంచే కన్నబాబు అనుచరుడిగా పనిచేస్తున్నానని, ఆయన ఆశీర్వాదం మరియు సిఫార్సు వల్లనే ఈ పదవి తాను పొందగలిగానని ధర్మారావు పేర్కొన్నారు. కురసాల కన్నబాబు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని, వాలంటీర్ల సమస్యలు, ఆశయాలు పార్టీ అధిష్టానానికి చేరవేసి పరిష్కారానికి కృషి చేస్తానని ధర్మారావు స్పష్టం చేశారు.ఈ నియామకంతో కార్యకర్తల్లో హర్షాతిరేకం నెలకొంది. పార్టీ నాయకులు, వాలంటీర్లు, కార్యకర్తలు ధర్మారావుకు అభినందనలు తెలియజేశారు.

## కోరుకొండ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

శ్రీరంగపట్నం సొసైటీ చైర్మన్ అడపా వీరబాబు..





**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 22:** కోరుకొండ మండలంలో శ్రీరంగపట్నం సోసైటీ పరిధిలోని శ్రీరంగపట్నం, కోటి, కోటి కేశవరం, బుల్లెద్దు పాలెం రైతు సేవ కేంద్రాలలో ధాన్యం కొలుగోలు శ్రీరంగపట్నం సొసైటీ చైర్మన్ అడపా వీరబాబు ఘనంగా ప్రారంభోత్సవము జరిపారు.ఈ సందర్భంగా చైర్మన్ వీరబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి రైతుకు మేలు జరుగుతుందని రైతును రాజును చేసే ప్రభుత్వమని కొనియాడారు. సొసైటీలో పరిధిలో ఉన్న ప్రతి రైతుకు అందుబాటులో ఉంటానని వీరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కొయ్యడాల వెంకటేశ్వరరావు,దొడ్డి మంగ, అప్పలరాజు, మద్దాల అమ్మాజీ రమణ శ్రీరంగపట్నం సర్పంచ్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ వాకపల్లి రాజు, మడకం భాగ్యలక్ష్మి మాజీ జెడ్పిటిసి సభ్యులు మల్ల అప్పల నరసారావు మాజీ ఎంపీపీ బదిరెడ్డి రాజా తన్నీరు తాతాజీ,కట్ట వెంకన్న బాబు, మాజీ ఎంపిటిసి నూలు అర్జునుడు,వెలిచేటి జగ్గారావు,అగ్రికల్చర్ ఏవో రఘు కుమార్, సొసైటీ సీఈవో గణపతి. అధికం శెట్టి కామరాజు, దాడి శ్రీను మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో కోర్ట్ కేసులు రాజీ చేసేలా సహకరించాలి-జిల్లా జడ్జి ఎం.అనురాధ



**కొవ్వూరు, పెన్ పవర్, నవంబర్ 22:**డిసెంబర్ 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ నిమిత్తము కొవ్వూరు 9వ అదనపు జిల్లా కోర్ట్ హాల్లో చైర్పర్సన్, 9వ అదనపు జిల్లా జడ్జి ఎం.అనురాధ పోలీస్ లకు సమేవేశం నిర్వహించారు. ఈ సమేవేశంలో 9వ అదనపు జిల్లా జడ్జి పోలీస్ ల నుండి సమాచారం తెలుసుకొన్నారు. ఏ ఏ పోలీస్ స్టేషన్ లలో ఎన్ని కేసులు పెండింగ్ లో వున్నాయి, ఎన్ని కేసులు రాజీకి గుర్తించారని, ఎన్ని కేసులు రాజీ అవుతాయఅని అడిగారు. రాజీ పడ దగిన కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవాలని, ఎక్కువ కేసులు రాజీ చేసి కోర్ట్ కు సహకరించాలని ఆమె అన్నారు. రాజీ మార్గమే రాజమార్గం అని ఆమె అన్నారు. ఈ సమేవేశంలో సీనియర్ సివిల్ జడ్జి జి.వి.ఎల్.సరస్వతి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జి.సాయి కృష్ణ. 2వైస్ క్లాస్ మేజిస్ట్రేట్ కే.నాగ లక్ష్మి. డి.ఎస్.పి.దేవకుమార్, కొవ్వూరు టౌన్ రూరల్ రూరల్ సి.ఐ, ఎస్.ఐ లు, ఎక్సైజ్ సిఐ లు, ఎస్.ఐ లు, కోర్ట్ కాన్స్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన స్ఫూర్తితో పోలిశెట్టి ఫౌండేషన్ నుంచి మరణించిన కుటుంబాలకు సహాయం

కాజులూరు మండలంలో 7 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ





**కాజులూరు, పెన్ పవర్,నవంబర్ 22:** జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రజలకు తోడుగా ఉండేందుకు పోలిశెట్టి లక్ష్మీ సుబ్బారావు మెమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్ చేపట్టిన సేవా కార్యక్రమం కొనసాగుతోంది. రామచంద్రపురం నియోజకవర్గం లోని మరణించిన 7 కుటుంబాలను పరామర్శించి వారికి నిత్యావసర సరుకులను అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ మరియు నియోజకవర్గ ట్రస్ట్ కోఆర్డినేటర్ గుబ్బల శ్రీనివాస్, పోలిశెట్టి పెదబాబు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.సహాయం పొందిన వారు:కాజులూరు మండలం:1. తాతపూడి అన్నవరం - కుయ్యేరు,2. కందపాముల గంగమ్మ - కుయ్యేరు,3. గొల్లపల్లి నాగరాజు - కుయ్యేరు,4. కలవల బాలనాగమ్మ,నామవానిపాలెం,5. పులగల అప్పలస్వామి - శలపాక,
6. లంక సత్యనారాయణ - జగన్నాథ గిరి,రామచంద్రపురం పట్టణం: 7. గంపల గంగరాజు - రాజబాబు నగర్,సేవా కార్యక్రమంలో జనసేన నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.కుటుంబ సభ్యులు ఈ సహాయం తమకు ఎంతో ఉప యుక్తంగా ఉందని, కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ సింహాలతో భయం..భయం



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 22:**గ్రామ సింహాలతో వాహన చోదకులు పాదచారులు బెంబేలెత్తుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవి స్తుందోనని స్థానిక ప్రజలు కూడా భయాందోళనకు గురవుతున్నారు. సీతానగరం మండల కేంద్రమైన సీతానగరం, సింగవరం సెంటర్లో వాహనదారులకు పాదచారులకు వీధి కుక్కలు ఇబ్బంది కరంగా మారాయి. వాహనాలపై వెళుతున్న సమయాల్లో వారి వెంటపడి కరవడం, వాహనాలకు అడ్డు తగిలి వాహనాలను క్రింద పడేయడం లాంటివి అనేకం ఇప్పటికే జరిగాయి. కొంతమంది ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా లేకపోలేదు సెంటర్లలో ప్రాథమిక పాఠశాల మహిళలు తిరిగే ప్రదేశం కావటం, పురుషోత్తపట్నం పోయే రోడ్డు వాన దారులకు భయం కలిగిస్తున్నాయి. అదేవిధంగా విద్యార్థులను భయపెడుతూ స్కూల్ కి వెళ్లాలంటే భయపడుతున్నారు. కనుక పై అధికారులు స్పందించి కుక్కలను నిర్మూలించ వలసిందిగా పాదచారులు, వాహనదారులు విద్యార్థులు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు కంబాల ఆర్థిక సహాయం

## చికిత్స పొందుతున్న ప్రైవేట్ హాస్పిటల్ కి స్వయంగా వచ్చి చెక్కులు అందజేసిన కంబాల కు కృతజ్ఞతలు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 22:** ఇటీవల రెండు రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను బిజెపి నాయకులు ఎన్నో హిందూ ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు కంబాల శ్రీనివాసరావు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన సమాచారాన్నీ తన అనుచరుల ద్వారా తెలుసుకున్న ఆయన స్వయంగా ప్రైవేట్ ఆస్పత్రి కి వచ్చి రెండు బాధిత కుటుంబాలకు చెరొక లక్ష చొప్పున రెండు లక్షల రూపాయల చెక్కులను ఆయా కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కంబాల మీడియాతో మాట్లాడుతూ, కోరుకొండ గ్రామానికి చెందిన మడి రత్న తేజ (30 ), కోటి గ్రామానికి చెందిన ఈరెళ్ళ రమేష్ (29) లు రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి కాళ్లు నుజ్జు, నుజ్జు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు . తన అనుచరుల ద్వారా ఈ సమాచారం తెలుసుకున్న తాను దళిత కుటుంబాలకు చేయూత అందిస్తూ వస్తున్నానని అన్నారు. ప్రమాదాల్లో గాయపడిన దళిత బాధిత కుటుంబాలకు తనవంతు సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. లక్ష రూపాయలు చొప్పున అందజేసినట్లు ఆయన తెలిపారు. రెండేళ్లుగా తాను హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక, వైద్య సేవలను పేద కుటుంబాలకు ఆర్థిక, వస్తు సహాయం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# శీలధిలో స్టూడెంట్ పేరెంట్ ఉత్సవ్..






**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 22:** కోరుకొండ శీలధి గ్లోబల్ స్కూల్లో స్టూడెంట్ పేరెంట్ ఉత్సవ్ వైభవంగా జరిగింది. డైరెక్టర్ గరగ లక్ష్మీ పద్మావతి నేతృత్వంలో స్టాఫ్ ఈ వేడుకను కన్నులపండువగా నిర్వహించారు. ఒకవైపు స్టూడెంట్స్ తో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మరోవైపు పేరెంట్స్ తోనూ ఫన్ గేమ్స్,నృత్యాలు చేయించి ఆకట్టుకున్నారు. పిల్లలు,పెద్దలతో కలిపి నిర్వహించిన ఈ ఉత్సవ్ శ్రోతల్ని అలరించింది. ఉదయంనుండి సాయంత్రం వరకు వినూత్నంగా నిర్వహించిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. లక్కీ డ్రాలు తీసి బహుమతులు అందజేశారు.

# ఎన్ఆర్ఈజీఎస్ పథకం పై అవగాహనా సదస్సు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 22:** మండల పరిధి లింగంపర్తి గ్రామ సచివాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ(ఎన్ఆర్ఈజీఎస్) పథకం పై అవగాహనా సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామం లో చేపట్టే కొత్త పనులను ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ పనుల పై ఈకేవైసీ నిర్వహించాలని ఈ సందర్భంగా జరిగిన సమీక్ష సమావేశంలో గ్రామ సర్పంచ్ యార్లగడ్డ చంద్రలేఖ రాజాచౌదరి తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట శ్రీధర్ ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతాటీ ఈశ్వరుడు సొసైటీ మాజీ అధ్యక్షుడు చిక్కాల లక్ష్మణరావు, సచివాలయ కార్యదర్శి సత్యనారాయణ , ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కొల్లి నాగరాజు, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

# అర్హులందరూ గృహాల కొరకు జియోట్యాగింగ్ చేయించుకోవాలి

## జనసేన నాయకుడు గబులంగి గణేష్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,నవంబర్ 22:** హౌసింగ్ పథకాలకు అర్హత కలిగిన ప్రతి గృహ యజమానులు తమ గృహాలకు జియోట్యాగింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని జనసేన నాయకుడు గబులంగి గణేష్ తెలిపారు. రింతాడ పంచాయతీ-2లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గడుతూరి సత్యనారాయణతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించిన సందర్భంగా ఈ సూచనలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో పారదర్శకత పెంచడం, అర్హులైన లబ్ధిదారులను ఖచ్చితంగా గుర్తించడం, రికార్డులను సక్రమంగా నిర్వహించడం కోసం జియోట్యాగింగ్ అత్యంత అవసరమని వారు స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ సిబ్బంది గృహాలను సందర్శిస్తూ భౌగోళిక రేఖాంశ%-%అక్షాంశాలతో పాటు గృహ యజమానుల వివరాలు, ఫోటోలు సేకరిస్తూ జియోట్యాగింగ్ ప్రక్రియను చేపట్టుతున్నారని వివరించారు. ఈ ప్రక్రియ వలన నిజమైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ఆలస్యం లేకుండా పొందగలరని గబులంగి గణేష్ తెలిపారు. అందరూ ఈ నెల 30వ తేదీలోపు తమ గృహాలకు జియోట్యాగింగ్ చేయించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ




**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 22 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు 15 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,32,900, అన్నదాన విరాళాల ద్వారా రూ. 48,762, కేశ ఖండన ద్వారా రూ. 9,560 తులాభారం ద్వారా రూ. 250, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 21,330 మొత్తం రూ. 2,12,802 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, సుమారు మూడు వేల ఐదు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ మొయిళ్ళ సంధ్య, ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులు ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలి-హెచ్ఎం పద్మ



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 22.** విద్యార్థి దశ నుండే ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాలపురం ప్రధానోపాధ్యాయురాలు పి. వెంకట కనక పద్మ అన్నారు. స్థానిక పాఠశాలలో శనివారం మాక్ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఎన్నికలు పునాదని, విద్యార్థులు తమ ఓటు హక్కును ఉపయోగించుకుని, ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటంలో వారి ఓటు ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందని, ఓటు వేయడంలో మార్పును తీసుకుని రావాలన్నారు. ప్రజలకు అవసరాలను తీర్చే నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఈ ఓటు హక్కు ఇస్తుందని అన్నారు. ఎన్నికలలో విద్యార్థుల వ్యక్తిగత బాధ్యత వారి భవిష్యత్తుపై ప్రభావాన్ని చూపిస్తుంది అన్నారు. దేశ భవిష్యత్తును దిశా దశ నిర్ధారించేది ఓటుహక్కేనని, ఓటుని డబ్బుకు,మద్యం వంటి ప్రలోభాలకు లోనై బానిసలు కాకూడదని, నిజమైన నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. ఓటింగ్ అనంతరం కౌంటింగ్ నిర్వహించి స్కూల్ ఎస్ పి ఎల్ ని ప్రకటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు వి. సూర్యనారాయణ ఎండి. రిజ్వాన్, ఉపాధ్యాయులు, సిఆర్పి కొయ్య నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుకొండ శ్రీలక్ష్మీ పద్మావతి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ముగిసిన వార్షిక కళ్యాణ మహోత్సవాలు.

- సోము వెంకన్న బాబు దంపతుల, స్వామి శ్రీనివాసు దంపతుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా శాంతి హోమాలు





**కోరుకొండ,పెన్ పవర్, నవంబర్ 22:** కోరుకొండ దేవుని కోనేరు వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక కళ్యాణ మహోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ఇరగవరపు రఘునాథ ఆచార్యులు సారాజ్యంలో ఆలయం వద్ద శ్రీ సుదర్శన లక్ష్మీ నరసింహ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి హోమం నిర్వహించారు. అలాగే స్వామివారికి ప్రత్యేక పూజలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిపారు. కాగా హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు సహకారంతో ఆలయం దినదిన పురోభివృద్ధి సాధిస్తుందని స్థానికులు కొనియాడారు. వార్షిక కల్యాణోత్సవాలకు, అన్నదానానికి రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు రెండు లక్షల రూపాయల విరాళాన్ని అందించినట్లు నిర్వాహకులు పలకంశెట్టి శ్రీనివాస్ తెలియజేశారు. అదేవిధంగా ప్రతినెల స్వామివారి ఆలయంలో నిత్య దూపదీప నైవేద్యాలకు 'కంబాల' ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆలయ అర్చకులు రఘునాథచార్యులు తెలిపారు. ఉత్సవాలు ఘనంగా ముగిసాయని, శనివారం శాంతి హోమాన్ని విజయవంతంగా నిర్వహించామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, భక్తులు సోము వెంకన్న బాబు దంపతులు, స్వామి శ్రీనివాస్ దంపతులు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కటకం చలం, కర్రీ గణేష్, సుంకర శ్రీను, గ్రామస్తులు భక్తులు హాజరయ్యారు.

# బాదంపూడి క్లస్టర్‌లో 'ముగ్గుల్లో సంక్రాంతి' ప్రత్యేక పాఠం





**ఉంగుటూరు, పెన్ పవర్, నవంబర్ 22.** ఉంగుటూరు మండలం బాదంపూడి క్లస్టర్ సమావేశం వై.వి. పద్మావతి, రేగాని రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం బాదంపూడి మోడల్ ప్రైమరీ స్కూల్‌లో జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఉపాధ్యాయుడు అల్లు శ్రీను 4వ తరగతి తెలుగు విషయంపై 'ముగ్గుల్లో సంక్రాంతి' అనే మోడల్ పాఠాన్ని టి.ఎల్.ఎమ్. పద్ధతిలో వినూత్నంగా బోధించారు.

సంక్రాంతి ముగ్గు ఆకృతులను వర్ణిస్తూ, గొబ్బెమ్మను ప్రతీకాత్మకంగా అలంకరించి, మహిళా ఉపాధ్యాయులతో కలిసి గొబ్బెమ్మ పాటలు పాడిస్తూ అభినయ పాఠం నిర్వహించారు. అంతేకాకుండా, భోగిమంటలు, హరిదాసు, గంగిరెద్దు, పొంగలి, పిండివంటలు, కోడిపుంజులు వంటి పండుగ సంప్రదాయాలను మోడల్ చిత్రాల రూపంలో చూపించి, భోగి పళ్లను రియల్‌గా పోయే విధానాన్ని ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్లస్టర్‌ను సందర్శించిన డైట్ కాలేజ్ అధ్యాపకులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, "ఇక్కడ నేర్చుకున్న సృజనాత్మక పద్ధతులను తరగతి గదిలో అమలు చేయాలి" అని ఉపాధ్యాయులకు సూచించారు. క్లస్టర్ ఛైర్మన్ వై.వి. పద్మావతి మాట్లాడుతూ, సంక్రాంతి పాఠాన్ని వినూత్నంగా నిర్వహించినందుకు అల్లుశ్రీనును అభినందించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ శిరికి శివ, క్లస్టర్ సి.ఆర్. ఎం.టి. రవికిశోర్, అరుణకుమారి, శింగవరపు శ్రీను, రుత్తుల లీలా కుమారి, చంద్రిక, శ్యామలతో పాటు పలువురు మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నవంబర్ 23న కాకినాడలో శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు

**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 22:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలను జిల్లాస్థాయిలో వచ్చే నవంబర్ 23న ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం లోని వివేకానంద హాలులో మధ్యాహ్నం 3:30 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకకు అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాధిపతులు సహా సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. భగవాన్ సత్యసాయి బాబా సేవ, మానవతా విలువలు, ఆధ్యాత్మికత ప్రాధాన్యతను గుర్తుచేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు.

